సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 338 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 10-02-2026


రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

రూ.300 కోట్లతో ఎస్టీపీల నిర్మాణం వేగవంతం చేయాలని సూచన

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు.

ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్ జోడిస్తేనే మెరుగైన మార్కెట్ సాధ్యమవుతుందని, ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల కోసం 'స్వయం' అనే పేరుతో ప్రత్యేక బ్రాండ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

ఈ బ్రాండ్ ద్వారా వారి ఉత్పత్తులకు అతిపెద్ద మార్కెట్ అందుబాటులోకి వస్తుందన్నారు.

అరకు కాఫీ తరహాలోనే కోకో పంటకు కూడా మంచి బ్రాండ్ తీసుకురావాలని సూచించారు.

పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు.

## ఉత్పత్తులకు బ్రాండింగ్,

# నాణ్యతే ముఖ్యం

**సీఎం చంద్రబాబు అసంతృప్తి.. మంత్రులకు క్లాస్**

**అన్ని మీకే తెలుసనుకుంటున్నారా..?**

**'క్వాంటం కంప్యూటింగ్'తో రాజధాని రూపురేఖలు మారుతాయి**

**స్వయం సహాయక సంఘాల కోసం 'స్వయం' పేరుతో ప్రత్యేక బ్రాండ్**

రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శులతో కీలక సమావేశం నిర్వహించారు. ఐదో బ్లాకులో జరిగిన ఈ సమావేశంలో ప్రొడక్ట్ పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, గ్రీన్ కవర్ వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.

మిగతా 2లో



## అంబటి రాంబాబుకు బెయిల్ మంజూరు



- సీఎంపై వ్యాఖ్యల కేసులో అంబటి రాంబాబుకు బెయిల్
- విడుదలవుతున్న సమయంలోనే మరో కేసు తెరపైకి
- పోలీసులతో దురుసు ప్రవర్తన కేసులో 14 రోజుల రిమాండ్
- ఈ నెల 22 వరకు అంబటికి జ్యుడీషియల్ కస్టడీ
- తిరిగి రాజమహేంద్రవరం జైలుకే అంబటి

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఒక కేసులో ఊరట లభించినా, మిగతా 2లో

## తిరుమల శ్రీవారికి అపచారం.. పీవీఎన్ మాధవ్ స్ట్రాంగ్ వార్నింగ్



- దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల అస్వస్థత ఘటన పై దర్యాప్తు చేయాలి
- తిరుమల వెంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హెచ్చరించారు.
- తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమల వికాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

తిరుమల వెంకటేశ్వరస్వామికి అపచారం జరిగితే చూస్తూ ఊరుకోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హెచ్చరించారు. తిరుపతిలో మిగతా 2లో

## ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాను పూర్తిగా

# నియంత్రణలోకి తీసుకొస్తున్నాం

**ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

- రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

NIHSAD, భోపాల్ ప్రయోగశాల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా భారత ప్రభుత్వ పశుసంవర్ధక డ డెయిరీయింగ్ శాఖ ద్వారా ఫిబ్రవరి 8న వ్యాధి నిర్ధారణ జరిగినట్లు ఆయన వెల్లడించారు.



రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా సోడమ్ మండలం అమ్మగారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లో గుర్తించిన ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా (పక్షి ఫ్లూ) కేసులపై ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోందని మిగతా 2లో

## 'పరీక్షలంటే ఒక ఉత్సవం'



ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'పరీక్షా పే చర్చా' 2026 రెండో ఎపిసోడ్‌లో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు.

పరీక్షల సమయంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలి? బోర్డు, పోటీ పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో ఎలా సిద్ధం కావాలనే అంశాలపై ప్రధాని కీలక సూచనలు చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'పరీక్షా పే చర్చా' 2026 రెండో ఎపిసోడ్‌లో భాగంగా విద్యార్థులు, మిగతా 2లో

## విమర్శలు ఎదురైనప్పుడల్లా లడ్డూ అంశాన్ని వాడుకుంటున్నారు

**శ్రీవారి కీర్తి, పవిత్రతను దెబ్బతీసేలా నిరంతరం అబద్ధాలు**

హిందూధర్మాన్ని బలిపెట్టే స్థితికి తీసుకొచ్చిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో--ఆర్డీనేటర్ కన్నబాబు

సిట్ నివేదికలో ఎలాంటి ఆధారాలు లేవని తేలినా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న కన్నబాబు

రాజకీయాల కోసం తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని ఆగ్రహం

తమ హయాంలోనే 3,000 ఆలయాలు నిర్మించామని వెల్లడి

తప్పుడు ఆరోపణలపై ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని వ్యాఖ్యలు





రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే తిరుపతి లడ్డూ వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్రంగా ఆరోపించారు. మిగతా 2లో

## యురేనియం శుద్ధి ఆపబోం

తమ విధానాలను నిర్దేశించే హక్కు ఎవరికీ లేదని తేల్చిచెప్పిన విదేశాంగ మంత్రి

అమెరికాతో చర్చలు జరుగుతున్నప్పటికీ అణు విధానంలో మార్పు ఉండబోదని వెల్లడి



అణు కార్యక్రమం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ మిగతా 2లో

## మన జట్టు చాలా స్ట్రాంగ్.. టీమ్ యూఎస్‌కు ఆల్ ది బెస్ట్

అమెరికా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

తమది చాలా బలమైన జట్టని కొనియాడిన అధ్యక్షుడు

గత వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌కు షాకిచ్చిన యూఎస్‌ఏ

భారత్, పాకిస్తాన్‌లతో ఒకే గ్రూప్‌లో ఉన్న అమెరికా



టీ20 ప్రపంచకప్ 2026 సందడి ఇప్పుడు అమెరికాను కూడా తాకింది. ఏకంగా ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ మెగా టోర్నీపై స్పందించడమే కాకుండా, తమ దేశ జట్టుకు మిగతా 2లో

## డాలస్‌లో కాదు.. పాక్‌లో ఉన్నట్లుంది!.. అమెరికా నేత ఆవేదన

అమెరికాలో ముస్లిం వలసల పెరుగుదలపై రిపబ్లికన్ పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు బ్రాండెన్ గిల్ ఆందోళన వ్యక్తం చేశారు.



న్యూయార్క్: అమెరికాలో ముస్లిం వలసల పెరుగుదలపై రిపబ్లికన్ పార్టీకి చెందిన కాంగ్రెస్ సభ్యుడు బ్రాండెన్ గిల్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా టెక్సాస్ రాష్ట్రంలో మిగతా 2లో

## 'శ్రీవారి భక్తులకు చంద్రబాబు, పవన్ క్షమాపణలు చెప్పాలి'



- నిజం చెబుతుంటే మాపై దాడులు
- జంతువుల కొవ్వు కలవలేదని సిట్ స్పష్టం చేసింది
- తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ముక్కు నేలకు రాసి భక్తులకు క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని తప్పుడు ప్రచారం చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు మిగతా 2లో

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పాలనలో రావాలని అందరినీ కోరుతున్నాను.

అవుట్ డేటెడ్, అవసరం లేని చట్టాలను సమీక్షించుకుని ముందుకు వెళ్దాం.

మెరుగైన ఫలితాలు సాధించడానికి ఎలాంటి లక్ష్యాలు కావాలో నిర్దేశించుకుని అంతా కలిసి పని చేద్దాం.

2026-27లో అనుకున్న లక్ష్యాలను సాధించేలా మన కార్యాచరణ ఉండాలి

రాష్ట్ర రాజధాని అమరావతిలో మంత్రులు, కార్యదర్శుల సమావేశం జరిగింది

ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించుకుంటున్నామని తెలిపారు.

పల్లె పండుగ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 11,328 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.

జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 10 వేల కోట్ల విలువైన పనులు ప్రారంభం అయ్యాయన్నారు.

నగర వనాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అటవీశాఖ ద్వారా చేపడుతున్నామని పవన్ పేర్కొన్నారు.

తక్కువ ఆర్థిక వనరులతోనే రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి అన్నార్తుల

# ఆకలి తీరుస్తున్నాం.

**కూటమి కట్టుబడి ఉంది**

**ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చే విధంగా ముందుకు వెళ్లాలి**

**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పాలనలో రావాలి**



ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రప్రభుత్వానికి పూర్తిగా సహకారం అందిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. నిధుల కొరత ఉన్నప్పటికీ నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

రాష్ట్ర రాజధాని అమరావతిలో మంత్రులు,

మిగతా 2లో

## మహాపచారం.. ప్రభుత్వం వదలిపెట్టదు



- తిరుమల శ్రీవారికి మహాపచారం చేసిన వారిని ప్రభుత్వం వదిలిపెట్టదని అని మంత్రి గొట్టిపాటి రవి హెచ్చరించారు.
- తిరుమల లడ్డూ నెయ్యి టెండర్లు సడలించి వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

తిరుమల శ్రీవారికి మహాపచారం చేసిన వారిని ప్రభుత్వం వదిలిపెట్టదని అని మంత్రి మిగతా 2లో

# అనాధ శవానికి అంత్యక్రియలు



**డోన్ టౌన్, ఫిబ్రవరి 09,(సీమ కిరణం న్యూస్):** డోన్ నుండి బెంగళూరు హైవే ప్యాపీలి వెంగలాంపల్లి చెరువు సమీపంలో రోడ్డు పక్కన యాచించుకుంటూ తిరుగుతున్న సుమారు 60 సంవత్సరాల వృద్ధ యాచకుడు దాదాపు 20 రోజుల క్రితం మరణించాడు రోడ్డు పక్కన కంప చెట్ల మధ్య పడి ఉన్న శవాన్ని అటుగా వెళ్తున్న కొత్తకోట వాస్తవ్యులు కొత్తకోట వీఆర్వో కి సమాచారం ఇచ్చారు ఆయన డోన్ టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ వారికీ సమాచారం ఇవ్వగా మృతదేహన్ని రూరల్ యస్.ఐ. మమత డోన్ జనరల్ హాస్పిటల్ లో పంచనామా నిర్వహించి మృతదేహన్ని అంత్యక్రియలు నిర్వహించండని ద్రోణాచలం సేవా సమితి ని కోరగా స్పందించిన సేవా సైనికులు మృతదేహన్ని హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఈ మహా కార్యక్రమానికి అయిన ఖర్చును ప్రొద్దుటూరు కు చెందిన కీర్తిశేషులు వై.నారాయణ రెడ్డి కుమారుడు చరణ్ తేజ్ రెడ్డి భరించారు, వైకుంఠ రథాన్ని రోటరీ క్లబ్ రాజయ్య గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాదిఖానా రాజా,గురుస్వామి,సుధాకర్,బాబా,ఆటో మధు,నారాయణ, సతీష్(పిట్టి)మరియు డోన్ రూరల్ స్టేషన్ పోలీసులు ఏ.ఎస్.ఐ. గౌస్,మధు,రవి లు పాల్గొన్నారు.


# ఇంటి పన్ను, కొళాయి పన్నులు తప్పనిసరిగా చెల్లించాలి

వెల్దుర్తి గ్రామ పంచాయతీ పి.డి.ఓ. కే. లక్ష్మీనాథ్



**వెల్దుర్తి, ఫిబ్రవరి 09, (సీమ కిరణం న్యూస్) ;** వెల్దుర్తి గ్రామంలోని ప్రతి ఇంటి యజమానులకు సంబంధించి ఇంటి పన్ను మరియు కొళాయి పన్నులు తప్పనిసరిగా చెల్లించాలని వెల్దుర్తి గ్రామ పంచాయతీ పి.డి.ఓ. కే. లక్ష్మీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను మరియు కొళాయి పన్నులు చెల్లించుటకు ఈనెల 10వ తేదీ ఆఖరి రోజు అని కాబట్టి గ్రామ ప్రజలు అందరూ గడువు తేదీ లోపు సంబంధిత కార్యాలయంలో పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీకి సహకరించాలని తెలిపారు. ఒకవేళ నిర్ణయించిన గడువు తేదీ లోపు ఇంటి పన్ను మరియు కొళాయి పన్నులు చెల్లించని యెడల, సాధారణ పన్నుతో పాటు లేట్ పేమెంట్ కింద అదనంగా ఫైన్ (జరిమానా) వసూలు చేస్తామన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా కొనసాగుటకు ప్రజలందరూ సమయానికి పన్నులు చెల్లించి సహకరించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# కొంపముంచిన ఓలా ఎలక్ట్రిక్ ఆ నిర్ణయంతో అందరికీ షాక్




ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల మార్కెట్ లో ఓలా సంస్థకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ కంపెనీ విడుదల చేసిన ఈవీల విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. స్టైలిష్ లుక్, బెస్ట్ ఫీచర్లు, అనేక ప్రత్యేకతలలో ఓలా వాహనాలు మార్కెట్ లో అడుగుపెట్టాయి. వాటికి ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభించింది. దీంతో ఆ మార్కెట్ లో దాదాపు 20 శాతం స్థానాన్ని ఓలా ఆక్రమించింది. ఎంత వేగంగా ఎదిగిందో అంతే స్థాయిలో ఓలా విమర్శలు ఎదుర్కొంది. ముఖ్యంగా ఈ కంపెనీ ఈవీ బైక్ లు సర్వీస్ విషయంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. వాటి పనితీరు బ్గాగాలేదంటూ కస్టమర్లు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కంపెనీ షేర్లు కూడా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఓలా తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 500 మందికి తొలగించేందుకు నిర్ణయ తీసుకుంది. భవిష్ అగర్వాల్ యాజమాన్యంలో నడుస్తున్న ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే సర్వీస్ విషయంలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్న సమయంలో కొత్తగా తన ఉద్యోగులను తొలగించాలనే నిర్ణయంతో మరో షాక్ ఇచ్చింది. కంపెనీ తన పునర్ వ్యవస్థీకరణలో భాగంగా వివిధ విభాగాల్లో వేర్వేరు స్థాయిలో ఉన్న ఉద్యోగులకు లేఆఫ్ ప్రకటించనుంది. ఓలా కంపెనీలో ఉద్యోగుల తొలగింపు జూలై నుంచే కొనసాగుతోందని తెలుస్తోంది. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తికానుంది. అనంతరం ఉన్న ఉద్యోగులను ఉపయోగించుకుని తద్వారా మార్జిన్లు, లాభాలను పెంచుకోవాలని కంపెనీ భావిస్తోందని సమాచారం. ఈ కంపెనీ ఈ ఏడాది మార్చి నాటికి 4011 మంది ఆన్ రోల్ ఉద్యోగులను కలిగి ఉంది. ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలో జరుగుతున్న మార్పులు కొత్తమే కాదు. గతంలో ఇలా ఉద్యోగులు తొలగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. మారుతున్న వ్యాపార వ్యూహాలకు అనుగుణంగా గతంలోనూ ఇదే తరహా లేఆఫ్ ప్రక్రియను ప్రారంభించింది. తన ఎలక్ట్రిక్ వ్యాపారం కోసం కార్లు, క్లౌడ్ కిచెన్, కిరాణా డెలివరీ అనే మూడు వ్యాపారాలను మూసివేసింది. దీనివల్ల దాదాపు వెయ్యి మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. ఓలా కంపెనీని ప్రస్తుతం అనేక వివాదాలు చుట్టుముట్టాయి. సంస్థ కార్యకలాపాలు, సేవల విషయంలో వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కుల ఉల్లంఘణ, తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేశారంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ విషయంలో సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. దీనిపై కంపెనీ స్పందించి దాదాపు 99 శాతం ఫిర్యాదులను పరిష్కరించినట్టు వివరణ ఇచ్చింది. అలాగే ఓలా వ్యవస్థాపకుడు భవీష్ అగర్వాల్, కమెడియల్ కునాల్ క్రమా మధ్య సోషల్ మీడియాలో వివాదం కూడా జరిగింది. అయితే ఎన్ఎస్ఈలో ఓలా ఎలక్ట్రిక్ షేరు విలువ స్వల్పంగా లాభపడి రూ.68 వద్ద కొనసాగుతోంది. ఇదే ఈ కంపెనీకి కొంచెం ఊరట నిచ్చే అంశం.

# కొత్త టెన్నిస్ స్కూటర్ మార్కెట్‌ను ఆడేసు కుంటుందా ఇటాలియన్ బ్రాండ్ ప్రత్యేకతలు ఇవే



ద్విచక్ర వాహనాలకు మన దేశం అతి పెద్ద మార్కెట్ గా మారుతోంది. జనాభాతో పాటు ఆదాయాలు కూడా పెరుగుతుండడంతో కొనుగోలు శక్తి బాగుంది. ఇదే సమయంలో కనీస అవసరంగా మారిన ద్విచక్ర వాహనాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల హవా నడుస్తోంది. మన దేశంలోనూ కూడా వాటికే ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రపంచంలోని దిగ్గజ కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. దీంతో రోజుకో మోడల్ మార్కెట్ లోకి విడుదలవుతోంది. ఈ జాబితాలోకి ప్రముఖ ఇటాలియన్ బ్రాండ్ వెలోసిఫెరో చేరింది. ఈ కంపెనీ తయారు చేసిన వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ మన దేశంతో విడుదలైంది. ఈ స్కూటర్ ధర, ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి. భారతదేశంలోని ఆటో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్నామని ఈ ఏడాది ప్రారంభంలో ఇటాలియన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్రాండ్ వెలోసిఫెరో (వీఎల్ఎఫ్) ప్రకటించింది. దానికి అనుగుణంగానే వీఎల్ఎఫ్ టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ స్కూటర్ ను విడుదల చేసింది. దీని ధర రూ.1.29 లక్షలు (ఎక్స్ ఫోరూమ్) గా నిర్ధారించింది. మహారాష్ట్రలోని కోల్హాపూర్ లో ఉన్న ప్లాంట్ లో ఈ స్కూటర్ ను తయారు చేస్తున్నారు. కేఏడబ్ల్యూ వెలోస్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ తో ఈ సంస్థకు భాగస్వామ్యం ఉంది. టెన్నిస్ 1500 డబ్ల్యూ ఎలక్ట్రిక్ మోటారు నుంచి 157 గరిష్ట టార్క్ విడుదల అవుతుంది.

# జాతీయ ఎరుకల హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ





**డోన్ టౌన్, ఫిబ్రవరి 09,(సీమ కిరణం న్యూస్):** డోన్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ ఎరుకల హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ. ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్యజిల్లా ప్రధాన కార్యదర్శి మోటా రాముడు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్ ముఖ్య అతిధులుగా పాల్గొని. గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత కనిపించాలి మైదాన ప్రాంతంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి. ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. 90/ సబ్సిడీతో రుణాలు ఇవ్వాలి ఐ టి డి ఏ లో ఎరుకల కమ్యూనిటీకి లోన్లు మంజూరు చేయాలి గిరిజనులకు విదేశీ విద్య కల్పించాలి. గిరిజనులను పారిశ్రామికవేత్తగా చేయాలి. రాబోయే బడ్జెట్ గిరిజనులకు 1000 కోట్ల కేటాయించాలి గిరిజనులకు రాబోయే రాజ్యసభ స్థానాలలో అవకాశం కల్పించాలి . రాయలసీమలో ఒక ఎమ్మెల్సీ స్థానం గిరిజన కల్పించాలి. జాతీయ ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడసరి గోపాల్ మాట్లాడుతూ. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలి. ఆంధ్రప్రదేశ్లో గిరిజనులపై దాడు ఆపాలి ఆంధ్రప్రదేశ్లో గిరిజనులకు 50 సంవత్సరాలు ఉన్న వారికి పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి. కాంట్రాక్టు పనుల్లో గిరిజనులకు 10 లక్షల వరకు నామినేటెడ్ ఇవ్వాలి. ప్రమోషన్లలో గిరిజనులకు సమచిత స్థానం కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు వెంకటేష్. ఆలిండియా ఎరుకుల హక్కుల పోరాట సమితి డోన్ అధ్యక్షులు చౌటా రామయ్య. చౌట మద్దిలేటి. దొరపల్లె శ్రీనివాసులు. కొత్త బురుజు రామాంజనేయులు జాలగిరి నాగరాజు గుండాల రాముడు. ఎరుకల కొండన్న. సేవా నాయక్. కంప వెంకటయ్య. దేవరకొండ నాగేషు. పెద్దరామయ్య. మహేష్ అడ్వకేట్. పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ఆరోపణలు మానుకోండి



భక్తుల మనోభావాలను చంద్రబాబు దెబ్బతీసేలా మాట్లాడుతున్నారు


కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు

మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 09, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి మండల కేంద్రంలోని వెల్దుర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు , గొడ్డు మాంసం కలిసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలు పూర్తిగా తప్పుడు వ్యాఖ్యలని ఆమె మండిపడ్డారు. ఈ విధమైన వ్యాఖ్యల వల్ల తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రతిష్టకు, కోట్లాది మంది భక్తుల మనోభావాలకు తీవ్రంగా దెబ్బతగిలిందని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడిని కూడా వాడుకునే దుర్మార్గపు ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారని ఆమె విమర్శించారు. లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, గొడ్డు మాంసం కొవ్వు లేవని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన ఎన్ డి ఆర్ ఐ, ఎన్ డి డి బి ల్యాబులు స్పష్టంగా నిర్ధారించాయని చెప్పారు. అయినప్పటికీ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తోందని ఆరోపించారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల కోట్లాది మంది వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్రంగా ఆవేదన చెందారని ఆమె పేర్కొన్నారు. నిజాలను అంగీకరించి ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన ముఖ్యమంత్రి, సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన దర్యాప్తుపై అలాగే ఎన్ డి డి బి, ఎన్ డి ఆర్ ఐ వంటి సంస్థలపై విమర్శలు చేయడం, ఈ అంశాన్ని ప్రశ్నిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులు జరగడం, వారి ఇళ్లను తగలబెట్టడం వంటి ఘటనలు దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ప్రజల దృష్టిలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహం నుంచి తప్పించుకోవడానికే ఇటీవల పార్టీ నాయకుల సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. పచ్చి అబద్ధాలు మాట్లాడి కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసిన ప్రభుత్వం, క్షమాపణ చెప్పకుండా అధికార బలం మరియు అనుకూల మీడియా సహాయంతో ఎదురుదాడి చేసి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు. తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదని, అది కోట్లాది మంది భక్తుల భావోద్వేగాలతో ముడిపడి ఉన్న పవిత్రమైన ప్రసాదమని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ప్రసాదంపై ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి అపవిత్ర వ్యాఖ్యలు చేయడం ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీసి తిరుమల పవిత్రతను దిగజార్చారని తీవ్రంగా ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సోదర సోదరీమణులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రవి రెడ్డి, మాజీ జడ్పిటిసి మెంబర్ సమీర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు , పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసిలు, వెల్దుర్తి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయా శాఖల అభివృద్ధి పనులలో ఖచ్చితంగా పురోగతి కనపర్చాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు, ఫిబ్రవరి 9(సీమకిరణం న్యూస్) :** వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనులలో ఖచ్చితంగా పురోగతి కనపర్చాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం ముఖ్యమంత్రి గారి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చిలో జరిగే కలెక్టర్ల సమావేశం నాటికి అన్ని విభాగాల్లో అభివృద్ధి కనిపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ బాగుందని, అయితే జాబ్ మేళాల ద్వారా కనీసం 7,000 నుండి 8,000 మందికి ఉపాధి కల్పించే విధంగా లక్ష్యంగా నిర్దేశించుకోవాలన్నారు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీర్స్) సమస్యల పరిష్కారంలో పూర్తి స్థాయిలో పురోగతి కనిపించాలన్నారు. సాంఘిక, గిరిజన, మైనార్టీ, బీసీ తదితర సంక్షేమ వసతి గృహాల్లో టాయిలెట్లు, తాగునీరు కోసం నిధులు మంజూరు చేస్తామని, వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. వసతి గృహాల్లో మెనూ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు 0–6 ఏళ్ల పిల్లలకు అందించే సేవలలో ప్రజల సానుకూల స్పందన (పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్) పెరగాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. గతంలో 'మాస్ డ్రైవ్' ద్వారా 85 బాల్య వివాహాలను ఆపగలిగారని, అదే రీతిలో పని చేస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలు జరగకుండా ఆపాలన్నారు. డి.ఆర్.డి.ఏ, సోషల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, అగ్రికల్చర్, డిఈఓ, తదితర అన్ని విభాగాలలో ప్రజల నుండి సానుకూల స్పందన పెరగాలన్నారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, పి 4, బయోమెట్రిక్ అప్డేషన్, ఇ–కెవైసి తదితర 5 పారామీటర్స్‌లో వెనుకబడి ఉన్నారని, పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు.తాగునీటి సరఫరాలో లీకేజీలు, మరమ్మతులు, జూ= నిధుల వినియోగంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. నీటి సరఫరాలో పొరపాట్లు చేస్తే సంబంధిత సిబ్బందిని వెంటనే తొలగిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. హౌసింగ్ విభాగంలో పి ఎం ఏ వై 1 మరియు 2 పథకాల కింద పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో జిల్లా ర్యాంకింగ్ ను మెరుగుపరచాలన్నారు. వరి సాగును తగ్గించి, ఉద్యానవన పంటలు మరియు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇది లేకపోతే రోజు గడవదు ఈ వ్యాపారంతో నష్టం అనేదే ఉండదు



ప్రస్తుతం వ్యవసాయంపై మక్కువ పెరుగుతోంది. ముఖ్యంగా యువత వినూత్న పద్ధతుల్లో వ్యవయాసం చేస్తూ భారీగా లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం డిమాండ్ ఉండే అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఈ రోజు తెలుసుకుందాం... ఏ వ్యాపారం చేయాలన్నా ముందుగా వచ్చే అనుమానం వ్యాపారం బాగా నడుస్తుందా లేదా అనే. అయితే ప్రతీరోజూ అవసరపడే వస్తువులను వ్యాపారంగా మార్చుకుంటే భారీగా లాభాలు పొందొచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో కొత్తమీర ఒకటి. మార్కెట్లో ఎన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసినా చివరిలో కొత్తమీర లేనిది తిరిగిరాము. ఇలాంటి కొత్తమీరను పెంచడం ద్వారా ఊహకందని లాభాలను ఆర్జించవచ్చని చెబుతుంటారు. కొత్తిమీర సాగుకు పెద్దగా స్థలం, పెట్టుబడి కూడా అవసరం లేదు. మార్కెట్లో నిత్యం డిమాండ్ ఉండే కొత్తిమీర సాగుతో చాలా మంది రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. ఇంతకీ కొత్తిమీర సాగు చేయడానికి ఎంత పెట్టుబి అవసరం ఉంటుంది. లాభాలు ఎలా ఉంటాయి. లాంటి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఎకరా స్థలంలో కొత్తమీర సాగు చేయడానికి కేవలం రూ. 15 నుంచి రూ. 20 వేలు మాత్రమే అవుతోంది. ఒక ఎకరాలో పండిన కొత్తమీరను విక్రయించడం ద్వారా సుమారు రూ. 50 నుంచి రూ. 60 వేల వరకు లాభాలు ఆర్జించవచ్చు. ఈ లెక్క చూసుకుంటే ఎకరానికి సుమారు రూ. 35 వేల నుంచి రూ. 40 వేల వరకు లాభం పొందొచ్చన్నమాట. ఇక కొత్తమీర సాగును అక్టోబర్ నెలలో ప్రారంభిస్తే మంచిదని నిపుణులు చెబుతుంటారు. ఎకరన్నర పొలంలో 15 నుంచి 20 కిలోల విత్తనాలను వసుకోవచ్చు. ఇక నీరు కూడా తక్కువే అవసరపడుతుంది. డ్రిప్ ద్వారా నీటిని అందించాల్సి ఉంటుంది. సాధారణంగా కొత్తమీర పంట రెండున్నర నుంచి మూడు నెలల్లో చేతికి వస్తుంది. కానీ రైతులు దాని పచ్చి ఆకులను విత్తిన ఒక నెల తర్వాత విక్రయించడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు.

## డిజిటల్ అరెస్టులు.. కొత్త ఆదేశాలు జారీ చేసిన సుప్రీం కోర్టు! ఆర్బీఐ, బ్యాంకులకు కీలక సూచన



సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్టులు, మోసాలపై , బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. రూ.54,000 కోట్ల డిజిటల్ మోసాలను ఖండించిన న్యాయస్థానం, బ్యాంకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితులకు పరిహారం, సైబర్ నేరాలను ఎదుర్కోవడానికి ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించాలని కోరింది. డిజిటల్ అరెస్టుల కేసులలో సకాలంలో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు సోమవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ఇతర బ్యాంకులను కోరింది. డిజిటల్ మోసాల ద్వారా రూ.54,000 కోట్లకు పైగా స్వాహా చేయడాన్ని దోపిడీ అభివర్ణించిన అత్యున్నత న్యాయస్థానం, బ్యాంకు అధికారుల కుట్ర లేదా నిర్లక్ష్యం లేకుండా ఇటువంటి సంఘటనలు జరగవని పేర్కొంది. అటువంటి కేసులను పరిష్కరించడానికి , బ్యాంకులు టెలికమ్యూనికేషన్ శాఖను సంప్రదించి, ఒక ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందించాలని కూడా కోర్టు కేంద్రాన్ని కోరింది. డిజిటల్ మోసాల ద్వారా ప్రజలు నష్టపోయిన డబ్బు అనేక చిన్న రాష్ట్రాల బడ్జెట్‌ల కంటే ఎక్కువ అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్‌మల్య బాగ్చి, ఎన్‌వి అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

### కొత్త ఆదేశాలు జారీ చేస్తుంది

కొత్త ఆదేశాలు జారీ చేస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ , టెలికాం డిపార్ట్‌మెంట్ ఇలాంటి లేదా నిర్ణయాలను పరిగణనలోకి తీసుకుని, అటువంటి నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి నాలుగు వారాల్లోగా ముసాయిదా అవగాహన ఒప్పందాన్ని రూపొందించాలని హోం మంత్రిత్వ శాఖను కోరింది. డిజిటల్ అరెస్ట్ కేసులను గుర్తించాలని సీబీఐని ఆదేశించిన ధర్మాసనం, గుర్తించిన డిజిటల్ అరెస్ట్ కేసులలో దర్యాప్తును కొనసాగించడానికి సమాఖ్య దర్యాప్తు సంస్థకు అనుమతి ఇవ్వాలని గుజరాత్, ఢిల్లీ ప్రభుత్వాలను కోరింది. డిజిటల్ అరెస్ట్ కేసులలో పరిహారం అందించడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడానికి ఆర్‌బిఐ, డిఓటి, ఇతరులు సంయుక్తంగా సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు కోరింది. డిజిటల్ అరెస్ట్ బాధితులకు పరిహారం మంజూరు చేయడంలో ఆచరణాత్మకమైన, ఉదారవాద విధానం అవసరమని పేర్కొంది, నాలుగు వారాల తర్వాత తదుపరి విచారణ కోసం పిటిషన్‌ను పోస్ట్ చేసింది. తదుపరి విచారణ తేదీకి ముందు తాజా స్థితి నివేదికలను దాఖలు చేయాలని అధికారులను కోరింది. డిసెంబర్ 16న డిజిటల్ అరెస్టుల బాధితులకు పరిహారం నిర్ధారించడంలో అమికస్ క్యూరీ ప్రతిపాదించిన సూచనలను పరిశీలించాలని కేంద్రాన్ని ధర్మాసనం కోరింది, అదే సమయంలో సైబర్ నేరస్థులు దేశం నుండి అపారమైన మొత్తాలను తీసుకెళ్లడంపై ఆందోళన వ్యక్తం చేసింది.

## భారత్ ఉత్పత్తి చేయాలని ప్రపంచం కోరుకోవడం లేదు! అనిత్ అగర్వాల్ సంచలన కామెంట్స్



ప్రపంచం భారత్‌ను కేవలం మార్కెట్‌గా చూడాలనుకుంటుందని, ఉత్పత్తిదారుగా కాదని అనిల్ అగర్వాల్ అన్నారు. దేశీయ ఉత్పత్తి ఉద్యోగాలను సృష్టిస్తుంది, స్వయం సమృద్ధికి కీలకం. చమురు, గ్యాస్‌లో భారత్‌కు అపార వనరులున్నాయని, సరైన అన్వేషణ, సులభమైన లైసెన్సింగ్ విధానాలతో దిగుమతులను తగ్గించి, సగం ధరకే చమురు ఉత్పత్తి చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. భారత్ ఉత్పత్తిదారుగా అవ్వాలని ప్రపంచం కోరుకోవడం లేదు, కేవలం ఒక మార్కెట్‌గా మాత్రమే ఉండాలని అనుకుంటోందని ప్రముఖ పారిశ్రామికవేత్త, వేదాంత గ్రూప్ చైర్మన్ అనిల్ అగర్వాల్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. “భారత్ ఉత్పత్తి చేయాలని ప్రపంచం కోరుకోవడం లేదు. మార్కెట్‌గా ఉండాలని మాత్రమే కోరుకుంటుంది. కానీ దేశీయ ఉత్పత్తి మాత్రమే ఉద్యోగాలను సృష్టిస్తుంది, ఇది ఇప్పటికే పలు దేశాల్లో రుజువైంది. మనం స్వయం సమృద్ధి కోసం పోరాడాలి. ఇది ఒకప్పుడు ఆహార దిగుమతులపై ఆధారపడిన దేశం. ఆ తర్వాత స్వయం సమృద్ధి సాధించింది. దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రభుత్వం ఒక ఉద్యమాన్ని సృష్టించిందని అనిల్ అగర్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### 90 శాతం దిగుమతి

భారత్ తన చమురు, గ్యాస్ అవసరాలలో దాదాపు 90 శాతం దిగుమతి చేసుకుంటున్నదని పేర్కొంటూ, మూడు వైపులా సముద్రం చుట్టుముట్టబడి ఉండటం వల్ల సరఫరా అంతరాయాలు సంభవించే అవకాశం ఉందని అగర్వాల్ అన్నారు. దేశీయ ఉత్పత్తిని పెంచడం తప్ప వేరే మార్గం లేదు. చమురు, గ్యాస్ మార్కెట్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, డిమాండ్ కనీసం మరో 20 సంవత్సరాలు పెరుగుతూనే ఉంటుంది అని ఆయన అన్నారు. భారత్ అపారమైన వనరులను కలిగి ఉందని, 300 బిలియన్ బ్యారెల్ల చమురు నిక్షేపాలు ఉన్నాయని, గయానా సామర్థ్యం కంటే 30 రెట్లు ఎక్కువ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా, మధ్యప్రాచ్యం, యూరప్‌లలో ఈ పరిశ్రమలో 10 శాతం మంది నిపుణులు భారతీయులే. కాబట్టి మనకు ప్రతిభ ఉంది. మనం చేయాల్సిందల్లా అన్వేషణ. అదే ఈ వ్యాపారం ప్రధాన అంశం. రెండు దశాబ్దాల క్రితం, అమెరికా హైడ్రోకార్బన్ దిగుమతులపై ఆధారపడి ఉంది, వ్యవస్థాపకులకు అన్వేషణను తెరిచి, వారికి లాభదాయకంగా మార్చడం ద్వారా వారు దానిని మార్చారు. ఇళ్ళు, పొలాల వెనుక ప్రాంగణాలను కూడా అన్వేషించారు అని అగర్వాల్ అన్నారు.

### దిగుమతుల ఖర్చులో సగం ధరకే చమురు ఉత్పత్తి

దిగుమతుల ఖర్చులో సగం ఖర్చుతో భారత్ చమురును ఉత్పత్తి చేయగలదని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. అయితే దేశం దాని పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి మరిన్ని అన్వేషణలు అవసరమని అన్నారు. నేడు భారత్‌లో 2,000 యాక్టివ్ లైసెన్స్‌లు ఉండాల్సి ఉండగా 200 కూడా లేవు. పరిశ్రమ, సంభావ్య పెట్టుబడిదారులు ప్రక్రియలు, నోటీసులు, కోర్టు కేసులు, లైసెన్స్‌లను రద్దు చేయడానికి భయపడుతున్నారు. పబ్లిక్ డొమైన్‌లో ఒక కోర్టు కేసు లేదా నోటీసు కూడా ప్రపంచంలో నిప్పులా రగులుతుంది అని ఆయన అన్నారు.

## కొత్త కారుపై రూ.1,48,000 వరకు తగ్గింపు! ఈ 3 కార్లపై భారీ డిస్కౌంట్లు



మీరు కొత్త కారు కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారా..? మీకో బంపర్ ఆఫర్ ఉంది. ఫిబ్రవరి 2026లో కొత్త కార్లపై భారీ డిస్కౌంట్ అందుకోవచ్చు. ఆటో మొబైల్ రంగంలో తీవ్రమైన పోటీ కారణంగా హోండా కంపెనీ తన వినియోగదారుల కోసం కార్లపై భారీ డిస్కౌంట్లను అందిస్తోంది.. ప్రతి నెలా వాహనాలపై బంపర్ డిస్కౌంట్లు అందిస్తుంటాయి కంపెనీలు. ఫిబ్రవరి 2026 లో కూడా మీరు కొత్త కారుపై రూ.148,000 వరకు ప్రయోజనాలను పొందవచ్చు. తీవ్రమైన పోటీ కారణంగా హోండా కస్టమర్ల కోసం అద్భుతమైన ఆఫర్లను అందించింది. హోండా అమేజ్, హోండా సిటీ, హోండా ఎలివేట్‌పై రూ.148,000 వరకు ఆదా అందుబాటులో ఉంది. ప్రతి మోడల్‌పై ఎంత డిస్కౌంట్ అందుబాటులో ఉందో తెలుసుకుందాం.

**హోండా అమేజ్ ధర, డిస్కౌంట్ వివరాలు:**

ఈ ప్రసిద్ధ హోండా కారు థర్డ్ జనరేషన్ మోడల్‌పై రూ.57,000 వరకు ఆదా చేయడానికి గొప్ప అవకాశం ఉంది. కంపెనీ ఈ ప్రయోజనాల వివరాలను అందించలేదు. కానీ అవి కార్పొరేట్ ఆఫర్‌కు అదనంగా ఉన్నాయని పేర్కొంది. ఈ కారు ఎ, ఎశ, ్గ శ మోడళ్లను 1.2-లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఎంపికతో మాన్యువల్, ఆటోమేటిక్ వేరియంట్లలో కొనుగోలు చేయవచ్చు. ఈ సబ్-4 మీటర్ సెడాన్ ధర రూ.747,790 (ఎక్స్-షోరూమ్) నుండి రూ.921,590 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. ఆటోమేటిక్ వేరియంట్ల ధర రూ.862,090 (ఎక్స్-షోరూమ్) నుండి రూ.999,900 (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది.

**హోండా సిటీ కొష్ట స్త్రవఅవతీఫ్అశీఅ ధర:**

5వ తరం హోండా సిటీ రూ.127,700 వరకు ప్రయోజనాలతో అందించబోతోంది. ఈ ప్రీమియం సెడాన్ గ్రేడ్‌లలో లభిస్తుంది. అన్నీ 1.5-లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో శక్తిని పొందుతాయి.

## రైల్వే ప్రయాణికులకు సూపర్ న్యూస్.. ఆర్డర్ చేస్తే మీ సీటు వద్దకే ఫుడ్.. ఐఆర్‌సీటీసీ ద్వారా..



ఇండియన్ రైల్వే మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైళ్లల్లో ఈ-ప్యాంట్రీ సేవలను ప్రారంభించింది. ప్రస్తుత కొన్ని రైళ్లల్లో ప్రవేశపెట్టగా.. త్వరలో అన్ని రైళ్లకు విస్తరించేందుకు అడుగులు వేస్తోంది. దీని ద్వారా ప్రయాణికులు ఫుడ్ కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండనే ఉండదు. ప్రయాణికులకు రైల్వేశాఖ మరో శుభవార్త అందించింది. రైలు ప్రయాణంలో ఆహారం కోసం ఇబ్బంది పడకుండా కొత్త సౌకర్యాన్ని తీసుకొచ్చింది. అదే రైళ్లల్లో అందుబాటులో ఉండే ప్యాంట్రీ కార్ ద్వారా ఫుడ్ ఆర్డర్ చేసుకునే విధానం. ప్రస్తుతం వివేక్ ఎక్స్‌ప్రెస్‌లో ఈ సౌకర్యాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. అది విజయవంతం కావడంతో తాజాగా 25 మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో అందుబాటులోకి తెచ్చారు. రాబోయే రోజుల్లో ప్యాంట్రీ కార్ ఉన్న అన్ని రైళ్లల్లో ఈ సదుపాయం కల్పించేందుకు రైల్వేశాఖ సన్నాహాలు చేస్తోంది. దీంతో ప్రయాణికులు ట్రైన్ ప్రయాణంలో ఆహారం కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. ఐఆర్‌సీటీసీ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఫుడ్ బుక్ చేసుకుంటే మీ సీటు వద్దకే తెచ్చి ఇస్తారు.

### ఎలా పొందాలంటే..?

ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా ఫుడ్ ఫ్రీ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది

ఐఆర్‌సీటీసీ ఫ్లాట్‌ఫామ్‌లలో బుక్ డ్ టికెట్ హిస్టరీ ఆప్షన్ క్లిక్ చేయాలి

అక్కడ ఈ-ప్యాంట్రీ మీల్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి

ఆ తర్వాత వెరిఫికేషన్ కోడ్ మీ మొబైల్‌కు వస్తుంది

ట్రైన్ ఎక్కాక ప్యాంట్రీ సిబ్బంది ఫుడ్ మీ సీటు దగ్గరకే తెచ్చి అందిస్తారు

ఫుడ్ డెలివరీ చేసే సమయంలో వెరిఫికేషన్ కోడ్ చెప్పాలి

ఇక ఫుడ్ కోసం డిజిటల్ పేమెంట్స్ చేయవచ్చు

ఇక మీకు ఒకవేళ ఫుడ్ డెలివరీ కాకపోతే మొబైల్, ఈమెయిల్‌కు క్యాన్సిలేషన్ మెస్సేజ్ వస్తుంది

రీఫండ్ కూడా మీ బ్యాంక్ అకౌంట్ల వెంటనే జమ అవుతుంది

ఈ-ప్యాంట్రీ ద్వారా స్టాండర్డ్ లేదా రైల్ నీల్ బుక్ చేసుకునే సదుపాయం ఉంది

ఇక మీ ఆర్డర్‌ను వెరిఫికేషన్ కోడ్ ఆధారంగా ఎప్పటికప్పుడు ట్రాక్ చేసుకోవచ్చు

### ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో కూడా..

ప్రస్తుత విశాఖ నుంచి సేవలు అందిస్తున్న ఏపీ ఎక్స్‌ప్రెస్‌లో కూడా ఈ-ప్యాంట్రీ సదుపాయం అమల్లో ఉంది. త్వరలో అన్ని రైళ్లకు విస్తరించేందుకు రైల్వేశాఖ ప్రయత్నాలు చేస్తోంది. త్వరలోనే దీనిని అన్ని రైళ్లల్లో ప్రవేశపెట్టనున్నారు. ప్రయాణికులు ముందుగానే ఫుడ్ బుక్ చేసుకోవడం వల్ల ఈ ప్యాంట్రీ సౌకర్యం ద్వారా మీ సీటు వద్దకే డెలివరీ చేశారు. దీంతో ట్రైన్ ఎక్కాక ఫుడ్ కోసం ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. ట్రైన్ ప్రయాణాల సమయంలో ఫుడ్ అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆ సమస్యను పరిష్కరించేందుకు రైల్వేశాఖ ఈ కొత్త సదుపాయాన్ని ప్రారంభించింది. దీంతో ఇది ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉండనుందని చెప్పవచ్చు.

## రూ. 10 వేల పెట్టుబడితో ఏడాదికి రూ. 2.5 లక్షల ఆదాయం.. ఎవర్‌గ్రీన్ బిజినెస్ ఇది.!



గునియా పిగ్స్ రోడెంట్ జాతికి చెందినవి, వీటిని పెంపుడు జంతువులుగా, పరిశోధనల కోసం, మాంసం కోసం పెంచుతారు. తక్కువ పెట్టుబడితో, సులభంగా గునియా పిగ్ పెంపకం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. వాటి హౌసింగ్, ఆహారం, బ్రీడింగ్ పద్ధతులు, మార్కెటింగ్ గురించి ఇప్పుడు తెలుసుకుందామా.. గునియా పిగ్స్ అనేవి రోడెంట్ జాతికి చెందిన జంతువులు. వీటిని సాధారణంగా కేవి అని కూడా పిలుస్తారు. సుమారు 5000 బీసీ కాలం నుంచే ఆదివాసీయులు వీటిని పెంచుకున్నారు. ఇవి అల్లరి చేయని పెంపుడు జంతువులుగా పేరుపొందాయి. అనేకమంది వీటిని పెట్స్‌గా పెంచుకోగా, కొందరు వీటి మాంసాన్ని కూడా తీసుకుంటారు. పరిశోధనలలో కూడా గునియా పిగ్స్‌ను విస్తృతంగా ఉపయోగిస్తారు. గునియా పిగ్ పెంపకం చాలా సులభం, ఇవి త్వరగా పెరుగుతాయి. ఎక్కువ పిల్లలను పెడతాయి. వీటిని కేజ్‌లలో లేదా విశాలమైన ఇండోర్ ప్రాంతాలలో ఫెన్సింగ్ వేసి పెంచవచ్చు. గునియా పిగ్స్ సుమారు ఏడు సంవత్సరాలు జీవిస్తాయి. కానీ వాటికి ఆడుకోవడానికి తగినంత స్థలం ఇస్తే ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంటాయి. ఆహారం విషయంలో, ఇవి ఎక్కువగా గ్రాస్, ముఖ్యంగా టిమోతీ, అల్ఫాల్ఫా గ్రాస్‌ను ఇష్టపడతాయి. కొత్తిమీర, పాలకూర, మొక్కజొన్న, అరటిపండు వంటివి అప్పుడప్పుడు అందించవచ్చు. సరైన ఆహారం అందిస్తే ఇవి రోగాల బారిన పడవు. బ్రీడింగ్ కోసం ఒక మగ గునియా పిగ్‌కు మూడు ఆడ గునియా పిగ్స్ ఉండాలి. ఇవి రెండు నెలలకే బ్రీడింగ్‌కు సిద్ధమైనా, మూడో లేదా నాలుగో నెలలో బ్రీడింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటాయి. ఆడ గునియా పిగ్ 16 రోజులు హీట్‌లో ఉండి, కలిసిన 65-70 రోజుల తర్వాత నాలుగు పిల్లల వరకు పెడుతుంది. ఇలా సంవత్సరానికి ఐదు సార్లు పిల్లలను పెట్టగలవు. మార్కెటింగ్ కోసం లోకల్ పెట్ షాప్స్‌కు హోల్ సేల్‌గా అమ్మడం మంచిది. పెట్స్‌గా అమ్మితే ఎక్కువ ఆదాయం వస్తుంది. ఆదాయం, ఖర్చులను పరిశీలిస్తే.. సుమారు 40 రోజుల నుంచి రెండు నెలల వయస్సు గల సెమీ అడల్ట్ గునియా పిగ్ జత రూ. 500కు లభిస్తుంది. మొదట్లో ఐదు మగ, 16 ఆడ గునియా పిగ్స్‌తో పెంపకం మొదలుపెట్టవచ్చు. రెండు నెలల్లో ఇవి పిల్లలను పెట్టడం ప్రారంభిస్తాయి. మొదటి బ్యాచ్‌లో 16 ఆడ గునియా పిగ్స్ ఒక్కొక్కటి నాలుగు పిల్లల చొప్పున మొత్తం 64 పప్స్‌ను ఇస్తాయి. వీటిలో 50 శాతం ఆడ పిల్లలను మళ్ళీ బ్రీడింగ్‌కు ఉపయోగించి, మిగిలిన మగ పిల్లలను మాంసం కోసం లేదా అమ్మకం కోసం పెంచవచ్చు. మాంసం కోసం పెంచితే రెండు నెలలకే 400 గ్రాముల బరువు వస్తాయి. మూడో బ్యాచ్ నుంచి పిల్లలను అమ్మడం ప్రారంభించవచ్చు. మూడవ బ్యాచ్‌లో సుమారు 600 పప్స్(300 జతలు) వస్తాయి. హోల్‌సేల్‌లో ఒక్కో జతను రూ. 400కు, పెంపుడు జంతువులుగా ఒక్కో జతను రూ. 600కు అమ్మవచ్చు. హోల్‌సేల్‌లో అమ్మితే ఒక బ్యాచ్‌పై రూ. 1,20,000 ఆదాయం వస్తుంది. ఇలా సంవత్సరానికి రూ. 10,000లోపు పెట్టుబడితో, రోజుకు 2-3 గంటల సమయం కేటాయిస్తే సంవత్సరానికి రూ. 2.5 లక్షల వరకు సంపాదించుకోవచ్చు.

## కేజీఎఫ్‌ను మించి.. భారత్‌లో అత్యధిక బంగారం ఏ రాష్ట్రంలో ఉందో తెలుసా..?



భారతీయులకు బంగారం అంటే ఒక ఎమోషన్, లక్ష్మీదేవి ప్రతిరూపం. ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, తులం బంగారం కొనాలని ప్రతి సామాన్యుడు కలలు కంటూనే ఉంటాడు. అయితే మన దేశానికి ఇంతటి బంగారాన్ని అందిస్తున్న రాష్ట్రం ఏదో మీకు తెలుసా ఉత్పత్తిలో కర్ణాటక రారాజుగా నిలిచినా, భూగర్భంలో ఉన్న అసలైన బంగారు నిధి మాత్రం మరో రాష్ట్రంలో దాగి ఉంది. ఆ రాష్ట్రం ఏదంటే మన దేశంలో బంగారం అంటే కేవలం ఆభరణం మాత్రమే కాదు.. అది ఒక సెంటిమెంట్, ఒక సురక్షితమైన పెట్టుబడి. పెళ్లిళ్లైనా, పండుగలైనా బంగారం ఉండాల్సిందే. ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, కొనుగోలుదారులు మాత్రం తగ్గడం లేదు. అయితే అసలు మన దేశంలో బంగారం ఎక్కడ దొరుకుతుంది.. ఏ రాష్ట్రం దగ్గర అత్యధిక బంగారు నిల్వలు ఉన్నాయి.? అన్న విషయాలు ఎప్పుడైనా ఆలోచించారా అవి తెలిస్తే మీరు ఆశ్చర్యపోవడం ఖాయం.

### 99 శాతం బంగారం అక్కడి నుంచే

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. భారతదేశంలో బంగారు ఉత్పత్తిలో కర్ణాటక తిరుగులేని అగ్రస్థానంలో ఉంది. రాయచూర్ జిల్లాలోని హుటి బంగారు గనులు దేశంలోనే అత్యంత పురాతనమైనవి. కేజీఎఫ్ సినిమా పుణ్యమా అని అందరికీ తెలిసిన కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కూడా కర్ణాటకలోనే ఉన్నాయి. దేశంలో తవ్వే మొత్తం బంగారంలో దాదాపు 99 శాతం ఒక్క కర్ణాటక నుండే రావడం గమనార్హం.

### కానీ.. నిల్వల్లో బీహార్ నంబర్ వన్

మీకు తెలుసా? అత్యధికంగా బంగారాన్ని ఉత్పత్తి చేసేది కర్ణాటక అయినప్పటికీ భూగర్భంలో అత్యధిక బంగారు నిల్వలు ఉన్న రాష్ట్రం మాత్రం కర్ణాటక కాదు అది బీహార్. బీహార్‌లోని జముయి జిల్లాలో సుమారు 222.8 మిలియన్ టన్నుల బంగారు ఖనిజ నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. దేశం మొత్తం మీద ఉన్న బంగారు నిల్వల్లో ఒక్క బీహార్‌లోనే 44 శాతం నిల్వలు ఉండటం విశేషం. ఇది కొన్ని చిన్న దేశాల మొత్తం బంగారం కంటే కూడా ఎక్కువే. ఇక్కడ పెద్ద ఎత్తున తవ్వకాలు జరిపితే భారతదేశ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలే మారిపోయే అవకాశం ఉంది. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లోతైన అధ్యయనాలు చేస్తున్నాయి.

### గనుల నుంచి మీ చేతి వరకు

బంగారం సాధారణంగా భూగర్భ గనుల్లో రాయి లేదా ఖనిజం రూపంలో ఉంటుంది. దీనిని తవ్వి తీసిన తర్వాత శుద్ధి చేసి, స్వచ్ఛమైన లోహంగా మారుస్తారు. భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వినియోగదారు కావడంతో మన అవసరాలకు సరిపడా ఉత్పత్తి లేక ఏటా టన్నుల కొద్దీ బంగారాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నాము. ధరలు ఎంత పెరిగినా బంగారంపై భారతీయులకు ఉన్న నమ్మకం చెక్కుచెదరలేదు. భవిష్యత్తులో బీహార్‌లోని నిల్వలను పూర్తిగా వెలికితీస్తే, భారత్ బంగారు ఉత్పత్తిలో మళ్లీ ప్రపంచ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది.

## పీఎఫ్ విత్ డ్రాపై కేంద్రం కీలక అప్డేట్.. త్వరలో కొత్త యాప్.. ఒక్క క్లిక్‌తో..



కేంద్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగులకు గుడ్‌న్యూస్ తెలపనుంది. యూపీఐ యాప్ ద్వారా పీఎఫ్ నగదును ఉపసంహరించుకునే సౌకర్యాన్ని ప్రవేశపెట్టందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం కొత్త యాప్‌ను రూపొందిస్తోంది. ఈ యాప్ ద్వారా పీఎఫ్ ఎలా విత్ డ్రా చేసుకోవాలో ఇప్పుడు చూద్దాం. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఇూఖీూ) కోట్లాది మంది పీఎఫ్ ఖాతాదారులకు ఊరట కలిగించే విషయం తెలిపింది. త్వరలో యూపీఐ విత్ డ్రా సౌకర్యాన్ని తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తుండగా.. ఏప్రిల్ 1 నుంచి దీనిని అందుబాటులోకి తీసుకురానుందని తెలుస్తోంది. దీంతో దీని కోసం దేశవ్యాప్తంగా ఉన్న కోట్లామంది ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు పీఎఫ్ విత్ డ్రా చేసుకోవాలంటే ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్లోకి వెళ్లి డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. క్లెయిమ్‌కు దరఖాస్తు చేశాక అకౌంట్లో జమ చేయడానికి చాలా ఆలస్యమవుతుంది. ఇప్పటినుంచి ఇవన్నీ అవసరం లేకుండా ఒకేచోట అన్నీ సేవలు లభించనున్నాయి.

### పీఎఫ్ కొత్త యాప్

ఈపీఎఫ్ సేవలన్నీ ఒకేచోట పొందేందుకు కేంద్రం కొత్త యాప్‌ను తీసుకురానుంది. యూపీఐ ద్వారా పీఎఫ్ విత్ డ్రా చేసుకోవడంతో పాటు పాస్‌బుక్ బ్యాలెన్స్, ఇతర సేవలు అన్నీ ఇక్కడ ఒకేచోట పొందవచ్చు. ఈ కొత్త యాప్‌లో యూపీఐ ఆప్షన్ ద్వారా పీఎఫ్ అకౌంట్లోని నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. యూపీఐ ద్వారా మీ బ్యాంక్ అకౌంట్లోకి నేరుగా నగదు జమ అవుతాయి. ఇక ఈ యాప్‌లోనే మీ పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. అలాగే ఇతర సేవలు కూడా ఇక్కడే పొందవచ్చు. దీంతో ఈపీఎఫ్ చందాదారులు వేర్వేరు వెబ్‌సైట్లు, మొబైల్ అప్లికేషన్లను సందర్శించాల్సిన అవసరం ఉండదు.

### ఎలా విత్ డ్రా చేసుకోవాలంటే..?

ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈపీఎఫ్ సభ్యులు తమ ఖాతా వివరాలను యాక్సెస్ చేయాడానికి లేదా సేవలకు ఈపీఎఫ్‌వో పోర్టల్, ఉమాగ్ యాప్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ కొత్త యాప్‌లో అన్నీ సేవలు ఒకేచోట యాక్సెస్ చేయవచ్చు. ఈ యాప్‌లో పీఎఫ్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవచ్చు. అనంతరం పీఎఫ్ విత్ డ్రా ఆప్షన్ సెలక్ట్ చేసుకుని యూపీఐను ఎంచుకోవాలి. యూపీఐ పిన్‌ను ఎంటర్ చేస్తే మీ బ్యాంక్ అకౌంట్లోకి నిధులు ట్రాన్స్‌ఫర్ అవుతాయి. కొత్త పీఎఫ్ యాప్ ప్రస్తుతం టెస్టింగ్ దశలో ఉండగా.. ఏప్రిల్‌లో దీనిని లాంచ్ చేసేందుకు కార్మికశాఖ సిద్ధమవుతోంది. ఇక ఆటోమేటిక్ సెటిల్మెంట్ ఇలా యూపీఐ విధానంలో జరగనుంది. అలాగే రూ.5 లక్షల వరకు నగదు ఆటోమేటిక్ సెటిల్మెంట్ చేసుకునేలా పరిమితి పెంచనున్నారు. ప్రస్తుతం రూ.లక్ష ఉండగా.. ఆ పరిమితిని రూ.5 లక్షలకు పెంచుతున్నారు. దీంతో ఉద్యోగులు తమ అవసరాల కోసం వెంటనే పీఎఫ్ నగదును ఉపసంహరించవచ్చు. కాగా త్వరలో పీఎఫ్ కనీస వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.25 వేలకు పెంచనున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com